ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123254

సంపుటి 15
సంచిక 65

విజయవాడ, సెప్టెంబరు 4, 1974 బుధవారం

4 పేజీలు
25 పైసలు



మావటిపై ఏనుగు పగ

కొచ్చిన్, సెప్టెంబర్ 3—ఇక్కడికి సమీపంలోని త్రిప్పిణితుర దేవాలయానికి చందిన ఒక ఏనుగు పిచ్చి ఎక్కినట్లు పరుగెత్తి, తన మావటిపై దాడిచేయడంతో అతను ప్రక్కనే ఏనుకలు పిరిగిపోయిన స్థితిలో అస్వస్థతకు లోనాడు.

ఇతర మావటీలు, అంగ వైద్య నిపుణులు ఏనుగును శాంతపరచడానికి చేసిన ప్రయత్నాలు విఫలం అయాయి. దానితో ఆ ఏనుగు స్వంత మావటినే అస్వస్థతకు గురిచేసి పరిపోయింది. అతడు బుధగింపు మాటలు చెబుతూ ఆ ఏనుగును తోవలోకి తీసుకొనివచ్చాడు.

దిగుమతి లైసెన్సుల వ్యవహారంలో కొందరిపై కేసులు

లోకసభలో న్యాయశాఖ మంత్రి ప్రకటన: పార్లమెంటరీ దర్యాప్తుకు ప్రతిపక్షాల ఒత్తిడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3—దిగుమతి లైసెన్సుల వ్యవహారంలో "కొన్ని నేరాలు జరిగినట్లే కనిపిస్తున్నదని" సీ.బి.ఐ. జరిపిన ప్రాథమిక పరిశీలనలో అభిప్రాయపడినట్లు న్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్.ఆర్. గోఖలే నేడు లోకసభలో ప్రకటించారు. కేసు నమోదుచేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు కూడా ఆయన తెలియజేశారు.

శ్రీ గోఖలే ప్రకటనకు ప్రతిపక్ష సభ్యులు ఎదే పదే అడ్డు తగిలారు. ఈ వ్యవహారంలో పార్లమెంటరీ దర్యాప్తుకు ప్రభుత్వం నిరాకరిస్తున్నదని వారు ఆరోపించారు.

మంత్రి ప్రకటన పూర్తి అయిన వెంటనే శ్రీ ఎ. వి. బాజ్ పాయ్ శ్రీ ఎస్. ఎస్. మిశ్రా, శ్రీ జ్యోతిర్మయీబసు ఒకేసారి లేచి, ప్రభుత్వం ఈ విషయంలో అనుసరిస్తున్న పద్ధతికి కారణం తెలిపారు. పార్లమెంటు త్రోసిపుచ్చాని, కోర్టులను ఈ వ్యవహారంలో తీసుకువస్తున్నారని శ్రీ బాజ్ పాయ్ విమర్శించారు.

శ్రీ గోఖలే మాట్లాడుతూ, నేరాలు చేసిన వారు అందరూ పన్నులు, లక్ష బయటి వారా అనే విషయం దర్యాప్తు చేయవలసి వున్నదని అన్నారు.

ఎదైనా సందర్భంలో, కొంత నేరం జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో ఎల్లడయినప్పుడు, తక్షణమే సంస్థ దర్యాప్తు పూర్తి అయిన తర్వాత దానిపై న్యాయ విచారణ జరిపించడ మనేది ప్రభుత్వ విధానమని శ్రీ గోఖలే చెప్పారు.

ఈ విషయంపై ప్రతిపక్షాల ఆందోళనతో ప్రభుత్వం ఎరిపిస్తున్నదని ఆయనఅంటూ, మిత్తిం వ్యవహారాన్ని జాగ్రత్తగా పరిశీలించవలసి వున్నదని చెప్పారు.

ఎవరిని రక్షించాలన్న ఉద్దేశం కాని, వెన కేసుకువచ్చే పుద్దేశం కాని ప్రభుత్వానికి లేవని ఆయన స్పష్టంచేశారు.

ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ, కొన్ని రోజుల క్రితమే కేసు నమోదుచేసుకోవడం జరిగిందని వెల్లడించారు.

దిగుమతి లైసెన్సుల ఉదంతంపై పార్లమెంటరీ దర్యాప్తు జరగాలని నేడు మూడవ రోజు కూడా ప్రతిపక్షాలు గట్టి పట్టుపట్టినపుడు శ్రీ గోఖలే ఈ ప్రకటన చేశారు.

"ప్రతిపక్షి" అనే పత్రికలో ప్రకటించిన ఒక వార్తపై పలు హక్కులకు భంగకరంగా వున్నదని పిలూమోడి (స్వతంత్ర) లేవనెత్తిన అంశంపై ఈ సమస్య తలెత్తింది. ఈ పత్రికకు శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ సంపాదకుడు.

పార్లమెంటు దొంగలను, ఏజెంట్లను కలియంగా వున్నదని ఆ పత్రికలో వ్రాశారని, దీనివల్ల పార్లమెంటు సభ్యులకు ఏవేదింపుదనగునని ఆయన సూచించారు.

అయితే, తనకు ముందు ఏటి నోటీసు ఇవ్వనందున, ఈ సమస్యను చేపట్టడంలో తమ అశక్తతను స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిలాన్ వ్యక్తంచేశారు. "ప్రతిపక్షి" పత్రిక ప్రతిరోజూ నోటీసును ముందే స్పీకర్‌కు పంపాయని, అవి ఎక్కడో జారిపోయి వుంటుందని అంటూ, శ్రీ పిలూమోడి పత్రిక పరోక్ష పత్రికని స్పీకర్ అందించారు.

ఈ దశలో కాంగ్రెసువారితో సభ్యులు అందరు ఆ పత్రికను చదవడం కనిపించింది. కాంగ్రెసు సభ్యుడు శ్రీ విక్రమ్ మహాజన్ లేచి, హక్కుల సంఘాన్ని కి విచేదించడానికి ఇది అత్యాసైన అంశమేనని అన్నారు.

దానిపై సభలో ఉద్రేకం చెలరేగింది. ఇదు వక్తలు వారు పరస్పరం గట్టిగా అరుచుకున్నారు. పార్లమెంటును ఇట్టి దుస్థితి రావడానికి ప్రభుత్వానిదే బాధ్యత అని లైసెన్సుల వ్యవహారంలో ప్రభుత్వం కొందరిని రక్షించడానికి పూనుకున్నదని ప్రతిపక్షనేతలు తిగ్గరగా అనడం వినిపించింది.

న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే ప్రతిపక్ష సభ్యుల కేకల మధ్య లేచి, "ప్రతిపక్షి" పత్రిక వార్తను కాదు చూడవలసిందని, ఆ విషయమై మాట్లాడకూడదని చెప్పారు.

కొంపాయి వార్తా పత్రిక లైసెన్సుల విషయంపై ప్రచురించిన వార్త గురించి కొంతకాలం క్రితం సభ్యులు ప్రభుత్వ దృష్టికి తెచ్చినపుడు దానిని వెంటనే సీ.బి.ఐ. దర్యాప్తుకు పంపామని, కొందరు నేరాలు చేసినట్లు సీ.బి.ఐ. కనుక్కొన్నదని ఆయన చెప్పారు.

శ్రీయతులు ఎస్. ఎం. మిశ్రా, మధు లిమాయే, హిందీ ముఖర్జీ, ఎ. వి. బాజ్ పాయ్, జ్యోతిర్మయిబసు, ఎస్. ఎ. డాంగే నేరుగా ఎన్నడూ రిజిస్టరుచేశారని అడిగారు. వ్యవహారం పార్లమెంటు ముందుకు వచ్చినపిదప కేసులు నమోదుచేయడం వల్ల హక్కులకు భంగం కలిగించినట్లేనని వారు వాదించారు.

శ్రీ గోఖలే— హక్కుల తీర్మానానికి అనుమతింపజాలని సభాపతియే సభానిని కోరారు.

అయితే సభానేత, ఆయన వాస్తవాలను వివరించినపుడు మీరు హక్కుల తీర్మానం ఎలా తెగలరు? అని ప్రశ్నించారు.

ఎక్స్‌ప్రెస్ రైలులో మహిళ మానభంగం

ముగ్గురు సైనికుల అరెస్టు

కివనగాబాద్, సెప్టెంబర్ 3— ఆగస్టు 31 వ తేదీర్వాత నిలిగురి. జాబారగింజ్ పేవన్ నడుపు వైశాలి ఎక్స్‌ప్రెస్ రైలులో 30 సంవత్సరాల వయస్సు కలిగిన ఒక మహిళను మానభంగం చేశారన్న ఆరోపణపై పైన్నాకి చెందిన ముగ్గురిని అరెస్టుచేశారు.

రెళ్ళలో టిక్కెట్లు తనిఖీచేసే ఒక ఉద్యోగికోసం పోలీసులు గాలిస్తున్నారు.

టిక్కెట్లు లేకుండా రిలో తనిఖీలు జరుగుతున్నారని, తనను మరొక పెట్టెలోకి మార్చవలసిందిగా టి. టి. చెప్పాడని, ఆ పెట్టెలో అప్పటికే ముగ్గురు మిలిటరీవారు వున్నారని ఆ మహిళ జాబారగింజ్ పోలీసు సేవలో ఫిర్యాదు చేసింది.

ఆ ముగ్గురు మత్తుగా త్రాగి ఒకరితరువాత ఒకరు ఆమెను అపహరించారని ఆ ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది.

చౌ ఎన్-లైకి ఇంకా తీవ్ర అస్వస్థత

టోక్యో, సెప్టెంబరు 3— మూడవరోజు కంగెపోటుతో గురియయిన చైనా ప్రధాని చౌ ఎన్-లై ఆరోగ్యం ఇంకా కుదుటపడినట్లు తెలుస్తున్నది.

అయితే, ఆయన అనుచరులు పున్నారీ స్వగృహంలో వుంటున్నది పెద్దగా కాలేదు.

బీహార్ పరిస్థితిపై చర్చకు ప్రతిపక్షాల పట్టుదల

వాయిదా తీర్మానానికి స్పీకర్ సమ్మతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3— ఆహారం కొరత, జీవన్యం, పరదలతో పతనమైపోతున్న బీహార్‌కు తగు సహాయం చేయనందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఆక్షేపించాలని కోరే వాయిదా తీర్మానాన్ని ప్రతిపక్షాలు నేడు లోకసభలో స్పీకరు అనుమతి కోరగా గిరిగాయి. అంతకుముందు దాదాపు అరగంటసేపు ఈ విషయమై తర్జన భర్జన జరిగింది.

ఇది అకస్మాత్తుగా తలెత్తిన సమస్యగా కనిపించదు. ఈ సమస్యలు ముగిసేలాగనే ప్రభుత్వం ఈ విషయమై ప్రకటన చేయగలదని సభాపతి నేడే నేడే హామీ ఇచ్చినప్పటికీ ప్రతిపక్షాలు తమ పట్టుదల లేదు. ఈ అంశంపై చర్చ జరగాలని పట్టు పట్టాయి.

ఇక "గత్యంతరం లేక" సభాపతి తీర్మానాన్ని ప్రకటనకు పెట్టడానికి అనుమతించి, నాలుగు గంటలకు చర్చ జరుగుతుందని ప్రకటించారు.

ఈ సమావేశం కాగానే, శ్రీ బాజ్ పాయ్, తదితరులు, బీహార్ గురించి చర్చ జరగాలని కోరుతూ అక్కడ పెద్దపెట్టు ఆకలిదాపులు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి 31 వేల టన్నుల ఆహార ధాన్యాలు పంపగలనని వాగ్దానం చేసిన కేంద్ర ప్రభుత్వం, పదివేల టన్నులు మాత్రం పంపిందని శ్రీ బాజ్ పాయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అసమర్థంగా వున్నదని, పలువురు మంత్రులు తమ ఎదవులను రక్షించుకునేందుకు ఎక్కువ కాలం ఢిల్లీలో గడపుతున్నారని కూడా ఆయన ఆరోపించారు. సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా, వి. పి. బి. నాయకుడు శ్రీ హిరేన ముఖర్జీ శ్రీ బాజ్ పాయ్ వాదనను బలపరచారు.

రాష్ట్రంలో పరిస్థితి తీవ్రంగానే వున్నదని కాంగ్రెసు సభ్యులు అంగీకరించారు. అయితే పరిస్థితిని తమ రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకోవడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని వీరు ఆరోపించారు.

ప్రతిపక్షాల ఎదురుదెబ్బలను గమనించిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, తర్వాతనంపై చర్చకు ప్రభుత్వానికి అభ్యంతరం లేదని, అయితే పని ముందువున్న అత్యవసర కార్యక్రమాలు పూర్తి అయిన పిదప చర్చ జరిపవచ్చునని సూచించారు. ఈ ప్రతిపాదన కూడా ప్రతిపక్షాలకు సంతృప్తి కలిగించలేదు.

అప్పుడు సభాపతి, తీర్మానానికి అనుమతి

(మిగతా 2 వ పేజీలో)

శీఘ్రగతిని భూ సంస్కరణల అమలుకు సన్నాహాలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 3— భూ సంస్కరణలకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిలును పార్లమెంటు ఆమోదించడంతో భూ సంస్కరణలను శీఘ్రగతిని అమలుజరిపడానికి ప్రభుత్వం తన యంత్రాంగాన్ని సిద్ధంచేస్తున్నది.

మిగులు భూముల విషయంలో చాలా లక్షలు, ప్రజలదాసలను పరిరక్షించడానికి దాదాపు రెండు వందల ప్రశ్నలు ఏర్పాటుచేస్తారు.

భూస్వాములు స్వచ్ఛందంగా తమ మిగులు భూములను గురించి ఇచ్చిన వివరాలను పరిశీలించడానికి 700 మంది డిప్యూటీ తహసీల్దారులు, రెండు వందమంది ఇన్స్పెక్టర్లతో సహా చాలా సిబ్బంది అవసరమవుతుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాష్ట్ర ఆదాయ భూపరిమితి చట్టం కింద 1972 సెప్టెంబర్—అక్టోబర్ నెలలో [illegible] భూ కమతాలకు సంబంధించి సమగ్ర సర్వేను ప్రారంభించి, ఇప్పటివరకు 4 లక్షల హెక్టార్ల భూమి మిగులు తేలినట్లు అంచనా వేసినట్లు అయన వివరించారు.

1972 లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 4 లక్షల హెక్టార్ల భూమి మిగులు తేలినట్లు అంచనా వేసినట్లు అయన వివరించారు.

1972 లో అసెంబ్లీ ఆమోదించిన భూసంస్కరణల చట్టం ప్రకారం మొత్తం భూమిని 11 తరగతులుగా వర్గీకరించి, జరిగింది అయన అన్నారు.

భూ కమతాల పరిమితి 4 నుండి హెక్టార్లు నుండి 21.85 హెక్టార్లవరకు కలవని కూడా అయన అన్నారు.

"సిక్కింను వలసగా మార్చడానికి ఇండియా యత్నం": చైనా ఆరోపణ

భారత ప్రభుత్వం చర్య గర్హనీయమని తీవ్ర విమర్శ

హాంకాంగ్, సెప్టెంబరు 3— ఇండియా పార్లమెంటు ఉభయ సభలలో సిక్కింకు ప్రాతినిధ్యం కల్పించడానికి ఉద్దేశించిన భారత రాజ్యాంగం సవరణ బిల్లుపై నేడు చైనా విశదంగా విమర్శించింది.

"సిక్కింను కబళించే" ఇండియా తన్నుకు పోలీసులు యూనియన్ స్థితిని కలదని పీకింది. ఆరోపించింది.

అత్యంత పరుష మైన పదజాలంతో కూడిన చైనా విమర్శను పారీ పత్రిక "పీపుల్స్ డెయిలీ" ప్రకటించింది. ఈ విమర్శతో జతగిన రిపోర్టును వెనుక న్యూచైనా వార్తాసంస్థ ప్రచురించింది.

చైనీస్ పత్రిక తన సంపాదకీయ వ్యాసంలో ఇలా పేర్కొన్నది:

"ఇండియా తన్నుకు ధర్మాన్ని ఆరాధించి అన్న దేశాలకు, ప్రజలకు దిగ్భ్రమను కొరవేసాయని కలిగించింది. చైనీస్ ప్రజలు భారత ప్రభుత్వపు గర్హనీయమైన చర్యను తీవ్రంగా విరోధిస్తున్నారు".

ఇండియా చర్య సిక్కింకు మాత్రమే పరిమితం కాదని పేర్కొంటూ, మొత్తం దక్షిణ ఆసియాను తనకు 'పాడి కాలనీ' చేసికొనడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని చైనీస్ పత్రిక పిందించింది.

ఇండియా తలపెట్టిన చర్యను పోలియన్ యూనియన్ జరపబడుతున్నట్లు ఆరోపించి, దక్షిణ ఆసియాలో ఆధిపత్యం ఎరిపిన ఎర్పరుచడానికి ఈ రెండు దేశాలే ప్రధాన కారణమని ఆ పత్రిక ఆక్షేపించింది.

"బలంగా దాడియ అధికార విస్తరణ కాముకులు; వారి మిత్రులైన సోవియట్ రిపిజనిస్టు విస్తరణవాదం మధ్య దురదాంధులు. అవిశేషాలు" అని ఈ పత్రిక అభివర్ణించింది

ఎ.ఎస్.పి వంటి కథనం ప్రకారం ఇండియా ధోరణిపట్ల ఈ పత్రిక తీవ్రంగా విమర్శించింది. సిక్కిం ప్రభుత్వం అధికారాన్ని నెరవేర్చడానికి తాను రాజ్యాంగాన్ని సవరిస్తున్నట్లుగా భారత ప్రభుత్వం చేస్తున్న వాదన "అత్యంత హాస్యాస్పదం, అసంగతం" అని చైనీస్ పత్రిక పేర్కొన్నది.

ఈ పత్రిక ఇంకా ఇలా తెలియజేసింది:

"సిక్కిం నేషనల్ అసెంబ్లీకి పదవులు తున్న వారు భారతీయులు లేదా వారి ఏజెంటు అన్న విషయం అందరికి తెలుసు. వారి పరిధులను సంబంధమైన అధికారాలను తమ గుప్పిటలో పెట్టుకొని ప్రధానాన్ని విషయం కూడా అందరికి తెలుసు ఇండియాలో చొరబడి సిక్కిం మంచి వచ్చినట్లు చేయుతున్న "ఆక్రమణ" భారత ప్రభుత్వం స్వయంగా కల్పనచేసిన, ఆడిస్తున్న ప్రహసనం తప్ప అన్యమేమీ కాదు."

శ్రీమతి ఇందిరా గాంధీని ఆమె తండ్రిని దూషిస్తూ చైనీస్ పత్రిక తన వివాదాస్పదంలో ఇంకా ఇలా తెలియజేసింది.

"నెహ్రూ అయన కుమార్తె ఎల్లప్పుడు ఇదే ధోరణిలో వ్యవహరించారు. ఇందిరా గాంధి ఈ విషయంలో తన తండ్రిని మించిపోతున్నది కూడా. మూడు సంవత్సరాల క్రితం సామ్రాజ్యపు సామ్యాజ్యవాదులైన సోవియట్ రివిజనిస్టుల సహకారంతో భారత ప్రభుత్వం బలప్రయోగం ద్వారా సిక్కిం నేమ విచ్ఛిన్నం చేసింది అని ఇటీవలనే అజాత శత్రువు ఎరిపి, దక్షిణ ఆసియా ప్రాంతంలో ఆధిపత్య పెరపరిపుష, తన ప్రభావాన్ని వ్యక్తపరిచింది. ఇదే సందర్భంలో తాను పెత్తందారుగా దక్షిణ ఆసియా దేశాల మధ్యన నెలకొల్పి. ఇంకా తాను తమ కూడా తన ప్రాబల్య పరిధిలోకి తెచ్చుకొనడానికి అది నిత్యకృత్యం చేసుకొన్నది."

నేపాల్ పత్రిక వ్యాఖ్య

ఖట్మాండూ, సెప్టెంబర్ 3— భారత పార్లమెంట్ లో సిక్కింకు ప్రాతినిధ్యం కల్పించే చర్యపట్ల నేపాల్ ప్రభుత్వం ఇ కొన్ని అభిప్రాయాన్ని ప్రకటించలేదు. కాని, అధికారంలో వున్నవారి భావాలను ప్రతిబింబించే ఒక పత్రిక, కొన్ని ప్రముఖ పత్రికలు న్యూఢిల్లీ ప్రతిపక్షాల విమర్శించాయి. అని తమ వాదాన్ని సమర్థించుకోవడానికి భారతీయ పత్రికలు చేసిన విమర్శలను కూడా ఉదహరించాయి.

ఇండియా ద్వేషిగా, చైనా అనుకూలంగా ప్రవర్తిస్తూ పోతున్న మోరార్జీ దేశాయి ప్రధానిగా అవార్డ ఉన్న పత్రిక

(మిగతా 2వ పేజీలో)

పార్లమెంటు విశేషాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— దిగుమతి లైసెన్సుల కుంభకోణంపై పార్లమెంటు కమిటీ విచారణ జరపాలని కోరుతూ గత వారం లోకసభలో ప్రతిపాదించిన తీర్మానంపై సంతకం చేసిన మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. సి. పాండే తన పేరును ఉపసంహరించుకున్నారు.

ఆ తీర్మానంపై సంతకాలుచేసిన ఉపసంహరించుకున్న అధికార పార్టీ సభ్యులలో శ్రీ పాండే మూడవవారు.

తేయాకు ఎగుమతులు

తేయాకు ఎగుమతులకు విడిగా లంపసీల సహకారంతో దీర్ఘకాల ఎగ్రిమెంటు చేసుకోడానికి తేయాకు వాణిజ్యసంస్థ ఉద్దేశిస్తున్నది.

నేడు రాజ్యసభకు సమర్పించిన ఆనవస్త కార్యక్రమాల సమీక్షలో ఈ విషయం వెల్లడించారు.

దేశంలో జరిగే తేయాకు పెంపకాలలో ఆ కార్పొరేషన్ త్వరలో పాల్గొని, ఉత్పత్తిదారులకు మంచిధర గిట్టుబాటు కావడానికి తోడ్పడుతుందని ఆ సమీక్షలో తెలియజేశారు. 1973-74 సంవత్సరపు కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితా, లెక్కలు కూడా సభకు ఆ సమీక్షతో పాటు సమర్పించారు.

'నాయకత్వం మార్పుకు ప్రధాని వ్యతిరేకం'

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ ప్రకటన

పాట్నా, సెప్టెంబర్ 3— రాష్ట్ర రాజకీయ నాయకత్వంలో మార్పును ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కోరడంలేదని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నేడు చెప్పారు.

అదు రోజులు పుండి ఢిల్లీ మంచి నేడిక్కడకు తిరిగివచ్చిన అదువాత విలేకరులతో మాట్లాడుతూ శ్రీ గఫూర్ ఈ విషయం చెప్పారు. ఢిల్లీలో శ్రీమతి గాంధి గారు, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్ శర్మ, కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ డి. కె. బరువా, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ తంద్రశేఖర్ యాదవ్‌లను కూడా కలుసుకున్న శ్రీ గఫూర్ చర్చలు జరిపారు.

"ఎలాంటి మార్పు పద్ధతి" అని శ్రీమతి గాంధి తనతో చెప్పినట్లు ఆయన అన్నారు.

పెట్రోలియం అనవ చేసిన లెజిస్లేటర్ పార్టీ ఎన్నికలపైన బాబూ ఎలాంటి తర్కి తీసుకుంటారని అడిగిన ప్రశ్నకు ఆ సమావేశం సంగతి తనకు తెలియదని శ్రీ గఫూర్ అన్నారు.

"సిక్కింతో ఇండియా సంబంధాలలో ఇతరుల ప్రమేయంలేదు": ఢిల్లీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3— సిక్కింలో ప్రజాస్వామ్య వ్యవస్థ అభివృద్ధియాలని, ఇండియాతో సమ్మిళిత సంబంధాలు నెలకొల్పుకోవాలన్న సిక్కిం ప్రజల కోర్కెలను తీర్చడంలో ఇండియా చేస్తున్నదేతప్ప ఇతరులకు సంబంధం లేదన్న వైఖరిని ఇండియా వ్యక్తం చేసింది

ఇండియాలో చోగ్యాల్ ప్రైవేటు పర్యటన

సిక్కిం చోగ్యాల్ ప్రైవేటు పర్యటనపై ఇక్కడికు రానున్నారు. అయన ఈ పర్యటనను, సిక్కింలో ప్రస్తుత రాజకీయ పరిస్థితికి సంబంధంలేదని చోగ్యాల్ కార్యదర్శి శ్రీ జె. టి. దెసీనా పత్రికలవారికి చెప్పారు.

రేపు చోగ్యాల్ ఇక్కడికు వస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసి అతిథి హోదా పేర్కొన్నారు శ్రీ చోగ్యాల్ తన పర్యటనను అమెరికా నందు కిమి తం రేపు ఇక్కడికు వస్తున్నారు.

అయితే రేపు చోగ్యాల్ భారత నాయకులతో చర్చలు జరుపవచ్చునని దెసీనా అన్నారు.

సిక్కింలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వంతో తిరిగి విచారణకి తలపడే ప్రశ్నలు చోగ్యాల్ అవలంబించడం పట్ల ఢిల్లీలో అధికవర్గాలు ఆశ్చర్యం వ్యక్తంచేశాయి.

ఈ అధికవర్గాలు టి మధ్యాహ్నం సిక్కింహౌస్ నుంచి చోగ్యాల్ కార్యదర్శి న్యాయ సంహాదాలు మిస్ లుయ్ షిమురి పత్రికా గోష్ఠిలో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించాయి.

ఇండియా పార్లమెంటులో సిక్కిం ప్రాతినిధ్యానికి సంబంధించి సిక్కిం ప్రభుత్వ చర్యలకు అంశాలను అమలు పరిచడంలోనూ సిక్కిం ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని కోరిన విషయం చోగ్యాల్‌కు తెలియదని పత్రికా గోష్ఠిలో వారిద్దరూ పేర్కొన్నారు.

కొత్తగూడెం ప్రాంతంలో కలరా: ముగ్గురు మృతి

కొత్తగూడెం, సెప్టెంబరు 3— కొత్తగూడెం నుండి గోలగూడెం ప్రాంతంలో కలరా వ్యాధి పోకి పిల్లి ముగ్గురు మరణించారు. మరి 21 మందికి కూడా ఈ వ్యాధి సోకింది.

ఆ గ్రామాన్ని సందర్శించిన కాంగ్రెసు లెజిస్లేటర్ శ్రీ సిహెచ్ కొత్తయ్య ఒక ప్రకటనలో ఈ వ్యాధిని అరికట్టడానికి అధికారులు వత్తర తీసుకోవలసిన చర్యలు చేశారు.

10 వ రోజున ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

హైదరాబాద్, సెప్టెంబర్ 3— ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఢిల్లీ 12 వ తేదీన తిరిగివస్తారు.

అయన ఢిల్లీ నుంచి 9 వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని, 11 వ తేదీ కేంద్ర అధికారులతో, ప్రధాన శాఖ మంత్రులను కలుసుకుంటారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు ప్రోత్సాహం

బాపట్లసభలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

బాపట్ల, సెప్టెంబరు 3— లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు ప్రభుత్వ ప్రోత్సాహం లభించగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు చెప్పారు.

దగ్గుపల్లి బారిసాలెం అది ఆంధ్ర సెంట్రల్ మెంటల్ కోపరేటివ్ సొసైటీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ప్రారంభోత్సవంచేస్తూ ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పారు.

ఈ పథకం క్రింద 206 ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. ఆ భూమిలో 136 భాగాలుగా విభజించారు. ఇందువల్ల 145 మంది రైతులు లబ్ధిపొందగలరు.

ఈ పథకానికి శాసన సభ్యులు శ్రీ కోన ప్రభాకరరావు గత ఆగస్టు 5వ తేదీన శంకుస్థాపన చేశారు. నెల రోజుల వ్యవధిలో ముఖ్యమంత్రి ఈ పథకానికి ప్రారంభోత్సవం చేశారు.

గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య ఈ పథకానికి 25 వేల రూపాయలు మంజూరు చేశారు. ఈ పథకానికి ఇంకా 75 వేల రూపాయలు అవసరమవుతుంది. అందుకుగాను అవసరం ఆంధ్రాబ్యాంకికి దరఖాస్తు పెట్టారు.

పార్లమెంటరీ మంచి 60 హార్స్ పవర్ గల ఇంజన్‌తో పరుగెడి పొలాలకు నీళ్ళిస్తారు.

ఈ భూములో పొగాకు నారు పెంచడానికి గాను ఎకరానికి 40 కిలోల చొప్పున 20 బస్తాల రసాయనిక ఎరువులను ప్రభుత్వం ముఖ్యమంత్రి అందజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 28 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలుగుంటూరు జిల్లాలో వున్నాయని, ముందు ముందు అన్నింటికి సహాయం చేయడం జరుగుతుందని చెప్పారు.

పారిశ్రామిక వాటికకు శంకుస్థాపన

నానక్‌లో పారిశ్రామిక వాటికకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శంకుస్థాపనచేశారు. అదేవిధంగా ఈ ముఖ్యమంత్రి పాల్గొని లాయకైన వారికి చేయడానికి మిగిలిన భూములను పారిశ్రామిక వాటికలుగా రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేయగలదని చెప్పారు.

ఈ పారిశ్రామిక వాటికలలో తయారైన వస్తువులను అక్కడక్కడే ప్రజలు, ప్రభుత్వేతర సంస్థలు కొనుగోలుచేసే విధానాన్ని గట్టిగా అమలు జరుపుతున్నారు.

ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ ఎ. కృష్ణస్వామి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కోన ప్రభాకరరావు స్వాగతం చెప్పారు.

స్టూవర్టుపురంలో

భూమి, నీటివనరుల వినియోగానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు స్టూవర్టుపురంలో ప్రారంభోత్సవం చేశారు. వ్యవసాయ పనిముట్లను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దొంగిల్చి అడవులకి తెచ్చేందుకు గ్రిట్ ప్రభుత్వ హామీలతో స్టూవర్టుపురం ఏర్పాటు జరిగిందని వారిలో మానసిక పరివర్తన తీసుకురావడానికి ఒక లక్ష రూపాయల వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

దొంగతనాలు మాని వ్యవసాయం



విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం వాయిదా పడబోదని ఉక్కు మంత్రిత్వశాఖ వర్గాలవారు చెప్పారు

"సిక్కింతో ఇండియా సంబంధాలలో ఇతరుల ప్రమేయంలేదు": ఢిల్లీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3— సిక్కింలో ప్రజాస్వామ్య వ్యవస్థ అభివృద్ధియాలని, ఇండియాతో సమ్మిళిత సంబంధాలు నెలకొల్పుకోవాలన్న సిక్కిం ప్రజల కోర్కెలను తీర్చడంలో ఇండియా చేస్తున్నదేతప్ప ఇతరులకు సంబంధం లేదన్న వైఖరిని ఇండియా వ్యక్తం చేసింది

ఇండియాలో చోగ్యాల్ ప్రైవేటు పర్యటన

సిక్కిం చోగ్యాల్ ప్రైవేటు పర్యటనపై ఇక్కడికు రానున్నారు. అయన ఈ పర్యటనను, సిక్కింలో ప్రస్తుత రాజకీయ పరిస్థితికి సంబంధంలేదని చోగ్యాల్ కార్యదర్శి శ్రీ జె. టి. దెసీనా పత్రికలవారికి చెప్పారు.

బొంబాయివద్ద తైవాన్ నౌకలో 70 లక్షల రూపాయలకుపైగా విదేశీ వస్తువుల పట్టివేత

బొంబాయి, సెప్టెంబరు 3— మస్సు ఎ.పి.ఎ ఎగుమతుల పిల్లి మిత్రులకి అక్రమ రవాణా వస్తువులను తైవాన్‌కు చెందిన ఒక నౌకలో పట్టుకొనగలమన్న సమాచారంతో కస్టమ్స్ అధికారులు వున్నారు. బొంబాయి హార్బర్‌లో ఉంచి వున్న ఈ తైవాన్ నౌకలో ఈ రోజు కూడా అధికారులు తమ సోదా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

వారు ఒక పెట్టెలుంచి 70 లక్షల రూపాయలకు మించిన విలువ గల విదేశీ వస్తువులు పట్టుకున్నారు. టేప్ రికార్డర్లు, గడియారాలు, వస్త్రాలు మొదలైనవి వాటిలో వున్నాయి.

ఇంకా నాలుగు పెట్టెలను తెరచి చూడవలసి వుంది. కనిపిస్తున్నదాని బట్టి గత రెండు రోజులుగా సోదా జరుగుతున్న ఈ వ్యవహారం ఈ మొత్తం పని పూర్తి కావడానికి కనీసం ఇంకా వారం రోజులు పట్టవచ్చునని అనుకొంటున్నది.

ఈ నౌక లంగరు వేసిన రోజు, అక్రమ రవ

1974 సెప్టెంబర్ 4 బుధవారం	1974 సెప్టెంబర్ 5 గురువారం
శ్రీ ఆనంద నామ సంవత్సర	శ్రీ ఆనంద నామ సంవత్సర
అ. రా. ఖ్ర ఉదయం తె॥ 3.46 ఉత్తరాభాద్రపదం॥ 44	అ. రా. ఖ్ర ఉదయం తె॥ 4.05 రేవతి రా॥ 3.01
వర్జ్యం: రా॥ 2 22 నుంచి 4.03 వరకు	వర్జ్యం: లేదు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

కొత్త రాజకీయ పక్షం

దేశంలో కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా నిలవగల రాజకీయ పక్షాన్ని స్థాపించడానికి మొదటినుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాని, ఇందువల్ల పార్టీలసంఖ్య పెరిగిందేతప్ప, కాంగ్రెసుకు ప్రత్యామ్నాయమైన రాజకీయ పక్షంగా ఏ ఒక్కటీ రూపొందలేకపోయింది.

కొన్ని కాంగ్రెసేతర రాజకీయ పక్షాలు కలిసి ఐక్య సంఘటనగా రూపొందడం, ఎన్ని కలలో పోటీచేసి గెలిచి ప్రభుత్వాలను స్థాపించడం కూడా జరిగింది. కాని, ఈ ఐక్య సంఘటన ప్రభుత్వాలు కూడా ఎంతో కాలం నిలవలేకపోయాయి. ఇందుకు ప్రధాన కారణం అట్టి ఐక్య సంఘటనలలో చేరిన పార్టీలు పరస్పర విరుద్ధమైన సిద్ధాంతాలు కలిగినవి కావడమో, లేక వాటి నాయకుల మధ్య వ్యక్తిగతమైన స్పర్ధలు బయలుదేరడమో.

ఇప్పుడు కొత్తగా ఏర్పడిన భారతీయ లోక్‌దళ్ ఇందుకు కొంత భిన్నమైనదిగా కనిపిస్తుంది. ఇది కేవలం కొన్ని రాజకీయ పక్షాల ఐక్య సంఘటన కాదు. కొన్ని రాజకీయపక్షాలు తమను తాము రద్దు చేసుకుని, ఒకే పార్టీగా ఏర్పడ్డాయి. ఈ రాజకీయ పక్షాలు పూర్తిగా పరస్పర విరుద్ధ భావాలు కలిగినవి కాక, కొంత వరకైనా కొన్ని విషయాలలో ఏకీభావానికి రాగలిగినందునే అవి ఒక పార్టీగా సంఘటితం కాగలిగినట్టు అనుకోవాలి.

అయితే, ఈ కొత్త పార్టీ కాంగ్రెసుకు ప్రత్యామ్నాయం కాగలదనడం సందేహాస్పదం. దీనిలో ఏడు వేర్వేరు పార్టీలు కలిసి వున్నాయి. వీటిలో ఏ ఒక్కదానికి జాతీయ స్థాయిలో బలం లేదు. అన్నీ ప్రాంతీయమైన పార్టీలే. భారతీయ క్రాంతిదళ్‌కు ఉత్తర ప్రదేశ్‌లో మంచి బలమే వున్నది గాని, అది తనకు తానుగా ఆ రాష్ట్రంలోనైనా కాంగ్రెసును ఓడించగలిగినంతటి పటిష్ఠమైనది కాదు. పైగా, ఇటీవల కొత్త పార్టీలో విలీనం సందర్భంలో దానిలో చీలికవచ్చి ఒకవర్గంపాత పేరుతోనే మిగిలిపోయింది. కాగా, ప్రగతి పార్టీ ఒరిస్సాకు మాత్రమే పరిమితమైనట్టిది. స్వతంత్ర పార్టీ పేరుకే జాతీయస్థాయి పార్టీ తప్ప దానికి ఏ రాష్ట్రంలోను తగినంత బలం లేదు. మిగిలినవన్నీ చిల్లర మల్లర పార్టీలు. అందువల్ల కాంగ్రెసుకు కేంద్రంలో సంగతి అటుంచి, ఆయా రాష్ట్రాలలోనైనా ప్రత్యామ్నాయం కాగలిగినంతటి బలం భారతీయ లోక్‌దళ్‌కు లేదనే చెప్పవచ్చు.

పోతే, సిద్ధాంతరీత్యానైనా కొత్త పార్టీ ప్రత్యేకత విశేషించి కనబడదు. మితవాదానికి, అతివాదానికి మధ్య మార్గాన్ని కొత్త పార్టీ అనుసరిస్తుందని దాని నాయకులు చెబుతున్నారు. కాని, కాంగ్రెసు చెబుతున్నది కూడా ఇదే. ప్రజాస్వామ్య విహితమైన సోషలిజం స్థాపన తన ధ్యేయమని కాంగ్రెసు అంటున్నది. ఇది మితవాదానికి, అతివాదానికి మధ్య మార్గమే కాదా?

అయినా, కొత్తపార్టీ సాధన ఒకవిధంగా ఆహ్వానించదగు పరిణామమే. దేశంలో ఎక్కడ కక్కడ పెక్కు పార్టీలు తలఎత్తి రాజకీయ రంగాన్ని గందరగోళం చేస్తున్నాయి. వాటి సంఖ్యను కొంతవరకైనా తగ్గిస్తున్నమేరకు కొత్త పార్టీ నిర్మాణం సంతోషింపదగిందే. కాని, బ్రిటన్‌లోవలె అమెరికాలోవలె రెండే రెండు పార్టీలలో కూడిన వ్యవస్థ మన దేశంలో ఎన్నటికీ అసంభవమేనని తోస్తుంది. మూడు, నాలుగు పార్టీలతో కూడిన వ్యవస్థకూడా దాదాపు అసంభవమే ననిపిస్తుంది.

పోటు తలక్రిందులై 12మంది దుర్మరణం

పాట్నా పడ్డ దుర్ఘటన

పీతాంబర్, సెప్టెంబర్ 3— ఇక్కడికి ఒక కిలోమీటరు దూరంలో జగన్‌పూర్ గ్రామం సమీపంలో 50 మంది ప్రయాణికులతో వెళుతున్న ఒక పడవ పడవ పోటు తలక్రిందులుకావడంతో కనీసం 12 మంది అక్కడే మరణించారని తెలుస్తున్నది.

పోలీసులు ఇంతవరకు రెండు మృతదేహాలను కనుగొన్నారు.

గురువారంనాడు రాష్ట్రంలో చిల్లర వర్తకుల హర్తాళ్

విజయవాడ, సెప్టెంబర్ 3— ఆహార కల్తీ చట్టం అమలులో కామన్ సెన్సుకు ఇవ్వవలసిన ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి సెప్టెంబరు 4వ తేదీన ఒక రోజు రాష్ట్ర వ్యాప్తంగా రిటెయిల్ వ్యాపారస్తులు హర్తాళ్ జరపడానికి నిర్ణయించినట్లు ఆంధ్ర ప్రదేశ్ వ్యాపారుల కమిటీ కార్యదర్శి శ్రీ గోపాలరావు నేడిక్కడ విలేకరులతో చెప్పారు.

తక్కువ నాణ్యతగల వస్తువులు అమ్ముతున్నందుకు, అసలే కల్తీ కిందకు రాకపోయినప్పటికీ, రిటైల్ వ్యాపారస్తులపై కేసులు పెడుతున్నారని కమిటీ సభ్యులు వివరించారు.

కల్తీ చేసినవారిని శిక్షించవలసిందేనని అంగీకరిస్తూ, పరకు వసూలుచేసిన ఉత్పత్తిదారులను అందుకు బాధ్యులను చేయాలని వారు వాదించారు.

అమలాపురం వర్తకుల నిర్ణయం

అమలాపురం, సెప్టెంబర్ 3— అమలాపురం కిరాణా వర్తకులు మొన్న ఇక్కడ సమావేశం జరిపి, పప్పులు, నూనెలు మొదలైన పరకులను ప్రస్తుతం వున్న ధరల కన్నా ఎక్కువకు అమ్మకూడదని తీర్మానించారు.

కిరాణా, జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ టి సత్యనారాయణ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి హాజరైన అమలాపురం వాణిజ్య, పారిశ్రామిక మండలి అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీయుతులు కొల్లూరి చినవెంకటరత్నం, గొర్తి సూర్యనారాయణ తదితరులు విలేకరులతో మాట్లాడుతూ, ఇరవైరూపాయలు ఎవరో చేసి, కల్తీ వేరాలను అమాయకులైన కిరాణా వర్తకులను జైళ్ళపాలు చేయడం జరుగుతున్న దృష్టాంతాలు తప్పనిసరి అయినందని చెప్పారు.

ఈత పోటీలలో జపాన్ ఆధిక్యత

మరి నాలుగు బంగారు పతకాలు పొందే అవకాశం

టోకియో, సెప్టెంబర్ 3— ఈత పందాలలో జపాన్ నేడు మరి నాలుగు బంగారు పతకాలు గెలుచుకొనవున్నట్టు కనిపిస్తున్నది. జపాన్‌కు చెందిన కుమురి యోషిమి మిగతాకు రెండవ స్వర్ణ పతకం లభించే అవకాశం వున్నది.

ఈత పందాల ఫైనల్స్ నేటి సాయంత్రం జరుగుతాయి. ప్రాథమిక పోటీలలో ఈ ఉదయం జపాన్ ఈతగాళ్ళు ఈత పోటీలలో అతి వేగంగా ఈదారు.

నేటి ఉదయం జరిగిన పురుషుల వాటర్ పోలో దక్షిణ కొరియా కువైట్‌ను ఓడించింది.

హైదరాబాద్‌లో వింతశిశువు జననం

హైదరాబాద్, సెప్టెంబర్ 2— ఇక్కడి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో నిన్న ఒక స్త్రీ రెండుతలల వింతశిశువును ప్రసవించింది.

పుటిన వెంటనే శిశువు చనిపోయింది.

"ఎగువ కృష్ణా ప్రాజెక్టును విడనాడలేదు"

కర్నాటక ముఖ్యమంత్రి ప్రకటన

బెంగుళూరు, సెప్టెంబర్ 3— ఎగువ కృష్ణా ప్రాజెక్టును విడనాడివేయడం జరగలేదు. కృష్ణాజలాల ట్రిబ్యునల్ నివేదిక కారణంగా ఎగువ కృష్ణా ఆనకట్ట, నారాయణపూర్ ఆనకట్టల నిర్మాణంపై ఎటి ప్రభావం పుండబోదని నేడు కర్నాటక శాసన మండలిలో ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్స్ చెప్పారు. ఎగువ కృష్ణా ప్రాజెక్టు కింద 200 టిఎంసి నీరు పుష్కలంగల నీటి వినియోగించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

కిరంజా ప్రాజెక్టు

గోదావరిపై నిర్మించతలపెట్టిన కిరంజా ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం, ఆంధ్రప్రదేశ్‌లో నిడదవోలు వివాదం కారణంగా మందగించినట్లు ఆయన మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నిర్మాణం చేసిన ఫలితంగా, ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగించగలమని. అయితే నీరు విడుదల చేయడంగాని, పనులు జరగకోవడం గోదావరి నదీజలాల ట్రిబ్యునల్‌కు సంబంధించిన విషయమని ఆయన అన్నారు.

ఒంగోలులో భాగ్యలక్ష్మి లాటరి టిక్కెట్లు అమ్మకం

ఒంగోలు, సెప్టెంబర్ 3— భాగ్యలక్ష్మి లాటరి టిక్కెట్లు అమ్మడానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్ వాసుదేవన్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

"ఆహార వాణిజ్య సంస్థను రద్దుచేసే సమస్యలేదు"

రాజ్యసభలో మంత్రి శ్రీ షిండే స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— ఆహార వాణిజ్య సంస్థను రద్దు చేసే సమస్యలేదని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎస్. పి. షిండే రాజ్యసభలో స్పష్టం చేశారు. అలా నివు కార్యకలాపాలు ఆ సంస్థను అప్పగించడానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

ఆహార వాణిజ్య సంస్థ కార్యక్రమాలు విడిగా విడిచిపెట్టాలని కూడా ప్రభుత్వం భావించడంలేదని, వాస్తవానికి ఏర్పాటు చేయ తలపెట్టిన మానవ వనరుల సంస్థను ఆహారసంస్థ అజమాయిషీ క్రిందకు తీసుకురావడానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ షిండే తెలియజేశారు.

ఆహార వాణిజ్య సంస్థ కలకత్తా యూనిట్ నుమారు ఒక వెయ్యిమంది కార్మికులను తొలగించాలని సంకల్పించిన దా. పి పాలధాన తీర్మానం ద్వారా కలుపుకు పడుతున్నట్లయితే ఆంక్షలకు సమాధానం చెబుతూ మంత్రి ఈ విషయం తెలియజేశారు.

ఇండియన్ టి సప్లయిస్ శ్రీ డి. ఎల్. సేన్ గుప్తా డిగ్రీ క్రెడిట్ సమాధానం చెబుతూ, సంస్థల నివి విధానాన్ని పటిష్టం చేయవలసిన అవసరం వుందని ప్రభుత్వ ఆహార విధానంలో ఆహార వాణిజ్య సంస్థ పాత్రను తక్కువ చేసే ఉద్దేశం లేదని శ్రీ షిండే పేర్కొన్నారు.

కార్మికులను రిక్రూటు చేయడాన్ని ప్రతిపాదన పట్టుపడ ప్రతిపక్ష సభ్యుల తీవ్ర విమర్శకు గురయింది.

సుమారు 800 మంది కార్మికులను ఏకపక్షంగా తిరిగి నియమించి పెడుతుకోవడం జరుగుతుంది. తొలగించిన మిగిలిన కార్మికుల సమస్యను సానుభూతితో పరిశీలించడం జరుగుతుందని శ్రీ షిండే హామీ ఇచ్చారు.

ప్రతిపక్ష సభ్యులు శ్రీ డి. పి. సేన్ గుప్తా, మార్క్సిస్టు సభ్యుడు శ్రీ మాకు మురియన్, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా ఆహార వాణిజ్య సంస్థ అధికారుల తప్పుడు విమర్శించారు.

శ్రీ సేన్‌గుప్తా మరి ముగురు కలసి ఈ వాదాన్ని తిప్పివేశారు.

రిక్రూటుచేసిన ఉద్యోగులను తిరిగి నియమించుకోవడానికి అవకాశాలను పరిశీలించడానికి ఎక్కువ బెంగాల్ కార్మిక మంత్రి అధ్యక్షతన ఒక పెంపు ఏర్పాటు చేసినట్లు శ్రీ షిండే తెలియజేశారు.

ఏ ఉద్యోగిని రిక్రూటు చేయలేదని సభకు మంత్రి చేసిన వాగ్దానాన్ని కింద పెడుతున్నారని శ్రీ కురియన్ ఆరోపించారు. తొలగించిన ఉద్యోగులందరిని తిరిగి నియమించుకోవాలని ఆయన కోరారు.

పార్టీ సంస్థ ఉద్యోగులను రిక్రూటు చేయడం జరగలేదు. రిక్రూటు చేసిన కార్మికులను తిరిగి నియమించుకోవడానికి అన్నివిధాలా ప్రయత్నించడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు.

దేశంలోని ఇతర ప్రాంతాలలో ఆహార వాణిజ్య సంస్థ కార్మికులను తొలగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని శ్రీ షిండే హామీ ఇచ్చారు.

సుమారు 4.33 లక్షల టన్నులు బియ్యం నిల్వ చేసే కార్యక్రమం ఆహార సంస్థకు గిడంగులు అవసరానికి మించి వున్నందున వాటి పరిధిపెంచాలని ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందువల్ల సుమారు 887 మంది కార్మికులు అవసరానికి మించి ఎక్కువయ్యారని ఒక సభ్యుడు లోక్‌సభలో మంత్రి వివరించారు.

అంచనాలసంఘం తొలి సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 3— రాష్ట్ర శాసనసభ జిల్లాల నియమించిన అంచనాల సంఘం తొలిసమావేశానికి సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న పాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

శాసనసభనుంచి 16 మంది, శాసన మండలినుంచి ఆరుగురు సభ్యులు ఈ సంఘంలో వున్నారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ పి. కాపు తొలుత స్వాగతం పలికారు.

రైల్వే రక్షక దళం

కాల్పులలో ఒకరి మృతి

గుంతకల్ సమీప స్టేషన్‌లో

హైదరాబాద్, సెప్టెంబర్ 3— గుంతకల్లు తొమ్మిదిమైళ్ళ దూరంలోగల వాతకొత్తచెర్వు రైల్వేస్టేషన్‌లో గత అదివారం పిల్లవుడు గూడ్స్ వ్యాగన్‌పై రద్దీలుకొట్టి సంపుపై రైల్వే రక్షకదళం కాల్పులు జరపగా ఒకడు మరణించాడు.

గాయాలు తగిలి మరొకడు పారిపోయాడు.

మాజీ మంత్రి శ్రీ అంజయ్యకు మాతృవియోగం

హైదరాబాద్, సెప్టెంబర్ 3— ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శ్రీ టి అంజయ్య తల్లి శ్రీమతి మాణిక్యమ్మ నేటి ఉదయం ఇక్కడ ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో మరణించారు.

ఆమె వయస్సు 70 సంవత్సరాలు. కొంతకాలంగా అస్వస్థతతో వున్నారు. ఆమెకు శ్రీ అంజయ్య ఒకే కుమారుడు.

బీహార్ పరిస్థితిపై వాయిదా తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

యాయి తీర్మానాన్ని చదవ వలసిందిగా శ్రీ బాజపాయిని కోరారు.

బీహార్ పరిస్థితిపై రాజ్యసభలో చర్చ

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా అభ్యంతరం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— బిహార్‌లో నెలకొని వున్న "అత్యవసర పరిస్థితి" అదే దేశంలో రాష్ట్రపతి పాలన ఒక సందర్భం కాదని, ఇక్కడ మార్క్సిస్టు సభ్యుడు శ్రీ కేపీ జోషి వర్ణించారు.

బీహార్ పరిస్థితి పట్ల వ్యక్తం కాకపోవడం లేదని రాష్ట్రపతి పాలన విధించడం ప్రభుత్వం ఉద్దేశం అని ఆయన అన్నారు.

ఈ అవకాశాన్ని తీసుకొని బీహార్ రైతులు భూములను వాపసు చేయమని కోరవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

జనవాక్యం

తాండవనదిపై పాతబ్రిడ్జి పరిస్థితి

తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాలను కలుపుతున్న తాండవనదిపై సుమారు 94 సంవత్సరాల క్రితం 126 అడుగుల పొడవు, 350 అడుగుల వెడల్పుగల బ్రిడ్జి నిర్మించారు. ఇటుకలతో నిర్మించారు. అతి ప్రాచీనమైన ఈ వంతెన జాతీయ రహదారిపైనున్న అయినప్పటికీ ఒక ముఖ్యమైన ఒక ఇరుకైన వంతెనగా చేస్తున్నది. దీనిపై నిత్యం 1800 మోటారు వాహనాలు నడుస్తుంటాయి. ఇప్పుడు ఇది 15 టన్నులకు మించిన బరువుగల వాహనాలు తిరగడానికి వీలులేదుగా అయారైనది. అతి పెద్ద వాహనాలు తిరగడానికి అన్న సదుపాయానికి మార్గం ఉండాలనుకుంటుంది.

దానికి ఒకేసారి రెండు వాహనాలు ఎదురెదురుగా ప్రయాణించడానికి వీలులేదు. అందువలన వంతెన పొడుగునా వరుసలను గుర్తు చూచింది. కేంద్ర ప్రభుత్వం ఈ పాత వంతెనకు మూడు వైపులగల దూరంలో సంవత్సరం క్రితం కొత్త బ్రిడ్జి నిర్మించింది. రైల్వే అధికారులు ఇంతవరకు ఓవర్ బ్రిడ్జి నిర్మించలేకపోయారు. కొత్త బ్రిడ్జి అభివృద్ధికి తాండవనదిపై పోయింది. అందుకోసం దానికి రాష్ట్ర ప్రభుత్వం అప్రోచ్ రోడు నిర్మించవలసి వున్నది. దాని నిర్మాణం ఇంకా పారంభం కాలేదు.

పాత బ్రిడ్జి పడిపోతే పరిస్థితి, తూర్పుగోదావరి జిల్లాల సంబంధం తెగిపోతుంది. కోనసీమ ప్రజలు కొన్ని అత్యవసర వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. ఆ సమయంలో ఎప్పుడు దీనివలన ప్రభుత్వం పెంచ తగు తర్వాత తీసుకొని రైల్వే అధికారులు సహకరించి నిర్మాణం పూర్తి చేయించగలరు.

ఇటు నుంచి పిఠాపురం వరకు సుమారు 21 కిలోమీటర్ల దూరంలో విహారంగావున్న 12 అడుగుల రోడును రెండు సంవత్సరాల క్రితం పూర్తిగా తవ్వివేసి రోడును 23 అడుగుల వెడల్పు చేశారు. దానికి సిమెంటురోడు వేయాలని సంకల్పించారు. అది లేకుండా రోడువిస్తారణం మధ్యలోనే ఆగిపోయింది. జాతీయ రహదారిపైవున్న ఈ ప్రాంతంలో వాహనాల రద్దీ చాలా ఇబ్బందిగా వున్నది. అందుచేత కేంద్ర ప్రభుత్వం తగు చర్యలను సమకూర్చి పనిపూర్తి అయ్యేలాగున చూడవలసినదిగా కోరుతున్నాము. ఇలాగే మరో సంవత్సరంవుంటే రోడు పూర్తిగా దెబ్బతినిపోతుంది.

రాష్ట్ర ప్రభుత్వం త్రివేణిసంగమం తాండవనదిపై నిర్మించిన ఈ కొత్త బ్రిడ్జికి త్వరగా ప్రారంభోత్సవం జరిపి దానిపై వెడుగా వాహనాలు నడపడానికి, పోతే ప్రస్తుతం వున్న పాత బ్రిడ్జి పడిపోయి ప్రజల రాకపోకలకు, ఇక్కడ కడుపు గల వాహనాలను నడపడానికి వీలుకి వస్తుంది.

పి. లక్ష్మీనరసింహం, తుని.

గిలకలదిండిలో మత్స్య పరిశ్రమకు కొత్త మలుపు

బందరు పట్టణంలో గల గిలకలదిండిలో ఈ రోజు ఉదయం కొత్తగా నిర్మించబడిన తొమ్మిది ఎకరాలు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఇప్పటికే 13 పూర్తి అయ్యాయి. మరొక మూడు నిర్మాణం కావాల్సి వుంటే, ఒక్కొక్క పడవకు రు. 6200 ఖర్చు అవుతుంది. ఇందులో 17 మంది పడవలకి ఏ ఖర్చులేదు కాక, ఒక్కొక్క పడవల నిర్మాణానికి పేదవారి ఇందులో తిరిగి ఆ పనిచేసే వారికి అవకాశం దొరికింది.

తీరప్రాంత మత్స్యకార్మికుల సహకార సంఘం వారు ఈ పడవలను తీసికొని వారికి లోన్ పద్ధతి ప్రకారం ఇస్తారు. ఇందుకు రు. 11 200 ఖర్చు అవుతుంది. ఒక్కొక్క పడవకు రు. 17 వేలకు వారు చేపలు పట్టుకొనే వారికి అందజేస్తారు. ఈ 17 వేలలో దుర్లేరు పడవకు కొనగోలు చేసే కార్మికులు వెయ్యి రూపాయలు డిపాజిట్‌గా పెట్టవలసి వస్తుంది. రెండు వేలరూపాయలు స్వయం ఉపాధి పథకాల క్రింద నుంచి వీరికి కలిగి రు యిస్తారు. మిగిలిన 14 వేలు రూపాయలు కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అప్పుగా యిస్తుంది. ఒక్కొక్క పడవలో స్వంతదారు కాకుండా ఎనుగురికి పనిదొరుకుతుంది. పాలేరు పడవకు 40 అడుగుల చేపలు లభించగలవు. అంటే ఒక్కొక్కరికి కర్చులు మొదలయినవి పోను వారికి 300 రూపాయల్లా పనిమీద కనీసం ఆదాయం దొరకగలదు.

ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ పర్యవేక్షణలో పరిశ్రమల శాఖ, మత్స్య పారిశ్రామిక శాఖ అధికారులు చేస్తున్నారు. ఎలా పనిచేయాలి కర్చు చేసే 60 పడవలు నిర్మించబడ్డాయి. అందులకు 600 మందికి పని దొరుకుతుంది. రు. 50 లక్షల విలువచేసే 2500 టన్నుల చేపలు అదనంగా లభిస్తాయి.

—రాష్ట్ర సమాచార కేంద్రం విజయవాడ.

ఉపాధ్యాయుల సంక్షేమానికి 20 లక్షల నిధి వసూలు

రాష్ట్రమంత్రి శ్రీ మండలి కృష్ణారావు ప్రకటన

విజయవాడ, సెప్టెంబర్ 3— సెప్టెంబర్ అయిదవ తేదీన జరగనున్న ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా ముద్రించిన టిక్కెట్లను విక్రయించడంద్వారా 21 లక్షల రూపాయల నిధి వసూలు చేయనున్నట్లు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి కృష్ణారావు చెప్పారు. ఈ నిధిని ఉపాధ్యాయుల, వారి కుటుంబాల సంక్షేమానికి వినియోగించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ టిక్కెట్లను అన్నదే అన్ని జిల్లాలకు పంపడం జరిగింది. శ్రీ మండలి చెప్పారు.

ఉపాధ్యాయుల ముఖ్య సమస్యలను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనని, ఆ సమస్యలను శీఘ్రగతిన పరిష్కారం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయగలదని ఆయన అన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించడం జరిగింది. ఆ సంఘం ఉపాధ్యాయుల సమస్యలను పూర్తి భూతితో పరిష్కరించగలదని మంత్రి చెప్పారు.

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, పత్రికలను విస్మరించి వారిని శ్రీ మండలి అభ్యర్థించారు.

పంచాయతీల ఆదాయంలో 15శాతం పేదల సముద్ధరణకు వినియోగం

నర్సరావుపేట సభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నర్సరావుపేట, సెప్టెంబర్ 2— పంచాయతీల ఆదాయంలో 15 శాతం పేద ప్రజలకు నివాసస్థలాలను మెరుగుపరచడానికి వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడి చెప్పారు.

శ్రీమతి కామ రాజమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన సభా భవనాలను శంకుస్థాపన చేసిన సందర్భంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ఆర్థికంగా వెనుకబడిన తరగతుల పురోభివృద్ధికి బ్యాంకులనుంచి సహకార సంఘాలనుంచి సహాయం లభించగలదని అన్నారు.

ఈ కాలేజీ భవనాలకు శంకుస్థాపన చేయడం తనకు సంతోషకరంగావున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం ప్రస్తుతం కొత్త కాలేజీలను నెలకొల్పే స్థితిలోలేదని, అందువల్ల ప్రయివేటు సంస్థలు, వ్యక్తులు ముందుకువచ్చి విద్యా సంస్థలను నెలకొల్పాలని శ్రీ వెంగళరావు అన్నారు.

రాష్ట్రంలో విద్యావకాశాలు పెంపొందించాలని ఆయన చెప్పారు. తాము అధికారంలోకి వచ్చినప్పటినుంచి పేదలకు ఐదు రూపాయల సంపాదనే కార్యక్రమాన్ని ప్రారంభించాడానని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ క్రింద భూములకు వీలు వ్యవస్థగా పరిహారం జరిగేటట్లు తర్వాత గైకొనగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

లోకలైజేషన్‌లో లోపాలు

నాగార్జునసాగర్ క్రింద లోకలైజేషన్‌లో లోపాలు కలిగినవని. అందువల్లనే రైతులకు లోడ పెట్టాలని విధించడం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

తాను ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత గుంటూరు జిల్లాలో రైతులపై 110 లక్షల రూపాయల మేరకు పెట్టిన లోడ్ తొలగించినట్టు ఆయన పేర్కొన్నారు.

కొత్తమైన తత్వంతో రెవిన్యూశాఖ పనిచేయాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కమిషనర్ వియమించి ఆయకట్టు పునర్వ్యవస్థీకరణకు కృషి చేయగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

సంపన్నులైన వ్యక్తులు ముందుకువచ్చి విద్య, మధ్యతరగతి ఎగువ తరగతి వారికి గా నెలకొల్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజలు ముందుకు వచ్చినపక్షంలో నర్సరావుపేట ప్రాంతంలో ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయగలమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

కాలేజీ భవనాల శంకుస్థాపన పనికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె రామలింగారెడ్డి అధ్యక్షతవహించారు.

ఈ సభలో జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కాసు వెంకటరెడ్డి ప్రసంగించారు. ముఖ్యమంత్రి కమ్ పూర్తి సహకారం అందజేయగలమని అన్నారు.

స్థానిక శాసనసభ్యుడు శ్రీ డి. కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ నర్సరావుపేట ప్రాంతంలో వెంకటాద్రి ఫౌండరీ, జాట్ మిల్లు నెలకొల్పడం, వారిశ్రామిక వాటి కమ పూర్తిచేయాలని, పాడి పరిశ్రమకు తగు ప్రోత్సాహ మివ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

పాడి పరిశ్రమ స్కూల్‌కు భవనాలను నిర్మించాలని కూడా ఆయన కోరారు. నాగార్జునసాగర్ పర్యటనను కేంద్ర ప్రజా పనుల శాఖకు అప్పగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రికి కాలేజీ కమిటీ తరపున శ్రీ కె. సూర్యనారాయణరెడ్డి స్వాగతం చెప్పారు.

పశ్చిమబెంగాల్‌కు ఆంధ్రప్రదేశ్ బియ్యం

కలకత్తా, సెప్టెంబర్ 3— పశ్చిమ బెంగాల్‌కు మిగులు బియ్యం అమ్మడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించినట్టు పశ్చిమబెంగాల్ ఆహారమంత్రి శ్రీ గోపాల దాస్ నాగ్ ఇక్కడ చెప్పారు.

ప్రస్తుతం ఖరీఫ్‌లో ఈ ఒప్పందం కుదుర్చుకోవడానికి కార్యక్రమం సిద్ధమవుతోందని శ్రీ ప్రఫుల్ల చంద్ర సేన్ ఆంధ్ర తెలిపారు హైదరాబాద్ వెళ్ళాలని అయన అన్నారు.

బీహార్ నాయకత్వం మార్పుకు ప్రధాని వైముఖ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— బీహార్ నాయకత్వం మార్పుగాని, మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణగాని చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అంగీకరించడం లేదు.

నేడు తనను కలుసుకున్న ముఖ్యమంత్రి అబ్దుల్ గఫూర్, మంత్రి శ్రీ కేదార్ పాండేలతో, ప్రస్తుత పరిస్థితి కొనసాగడానికే తాను ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఆమె తెలిపారు. వీరిద్దరూ ప్రధానితో పర్యాయంగా తర్వాత కలిశారు.

ప్రస్తుత జనతా కాంగ్రెసును పరిరక్షించగలమని ఆమె నమ్మకంగా చెప్పారు. ప్రధాని అన్నట్టు తెలుస్తున్నది.

ప్రధాని తన తర్వాత బిహార్‌లో ఆపెంగ్లీ రకం కొనసాగాలని శ్రీ ఉత్తమ్ సింగ్ చేసిన ఉద్యమం రాష్ట్రంలో పదవులు, దుర్భిక్షం వల్ల ఏర్పడుతున్న పరిస్థితులను ప్రస్తావించారు.

ముఖ్యమంత్రి కాలేజీ కమిటీ తరపున శ్రీ కె. సూర్యనారాయణరెడ్డి స్వాగతం చెప్పారు.

ఈశాన్య కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి

బీహార్ నిన్న రాష్ట్రపతి పరిస్థితి గఫూర్ అనుకూలం. వ్యతిరేకవర్గం బలాన్ని అంచనావేయడం పలువురిలో కొనసాగుతూ రాష్ట్ర కాంగ్రెసు లిఖితపూర్వకంగా కోరుతూ శ్రీ ఉపేంద్ర, శ్రీ కేదార్ సింగ్, ఏపీ శ్రీ రాజాసింగ్‌లు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సి. డి. శర్మకు టెలిగ్రాం పంపారు.

ఈశాన్య మధ్యలో ఎ ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ తంగ్రాంగ్ కోయాదేవ్ పాటా పెద్ద నాయకులతో చర్చలు జరుపుతారు. పరిస్థితి అంచనావేస్తారు ఈ విషయాన్ని ఎ ఐ. సి. సి. ప్రతినిధి ఒకరు తెలిపారు.

పెట్రోల్ పరిశ్రమ అభివృద్ధి బిల్లును ఆయన ప్రవేశపెడుతూ, పెట్రోల్ పరిశ్రమ అభివృద్ధి విధులపై

రాజమండ్రి, కాకినాడలకు 4.5 శాతం చెన్నగల పాలు

రాజమండ్రి, సెప్టెంబరు 3— కాకినాడ, రాజమండ్రిలకు 4.5 శాతం చెన్నగల పాలు సప్లయి చేసారు. ఈ పాలు రాజమండ్రిలో లీటరు 1.60 పైసలు, కాకినాడలో లీటరు 1.70 పైసలకు విక్రయిస్తారు.

పీఠాపురంలో ఎరువుల పటిపేత

పీఠాపురంలో ఒక ప్రైవేటు ఇంటి నుంచి 70 ఎరువుల బస్తాలను రాజమండ్రి వచ్చి-కిలెక్టరు ఆఫీసు పట్టుకున్నారు.

వాటిని వ్యవసాయ శాఖకు అందియచేయడం జరిగింది.

వర్గీకృత ప్రకటనలు

వధువు కావలయును

"రెడ్డి వంశమునకు చెందిన 24 సంవత్సరాల యువకునకు, రెడ్డి వంశమునకు చెందిన 12 సంవత్సరాల అందమైన అమ్మాయి కావలయును. వివరములకు ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి" కె. నర్సిరెడ్డి, వాడపల్లి, (పోస్టు) మిర్యాలగూడెం (తాలూకా), నల్లగొండ జిల్లా

పెండరు నోటీసు

కృష్ణాజిల్లా నూజివీడు ఎండాయితి పమితికి 2-3 సంవత్సరముల మధ్య వయస్సు గల 1000 పెయ్యి గొర్రెలు మొక్కలు 10.9.74 తేదీలో వరవరా చేయుటకు నీటివేసిన పెండరు 10.9.74 తేదీ సాయంత్రము 3.00 గంటలకు వరకు వమితి ఆఫీసులో సీలుకోవడమైనది. అదేరోజు సాయంత్రము 4.00 గంటలకు హాజరైన పెండరర్ల సమక్షమున పెండరు తెరవడమైనది. ప్రతి పెండరుదారు రు. 100/-లు డిపాజిట్ సమితి జనరల్ నిధులకు చెల్లించి, పెండరు దరఖాస్తులు పెండరులకు జత పరచవలయును. ఇంకా వివరములు కావలసిన వారు, సమితి సంబంధించి వేళలందు తెలిసికొనవచ్చును.

(సం) కె. జగన్నాథేశ్వరరావు, బాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు, నూజివీడు.

పెండరు నోటీసు

రాజమండ్రి పురపాలక సంఘ కార్యాలయము

